www.jananinadam.com
RNI NO:TGTEL/25/A0870

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

## జిల్లా వారిగా విలేకర్లు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ . అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న **జననినాదం** తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను,

**సంప్రదించాల్సి నెంబర్**

9550100197,9490111460

ఆదివారం 12-07- 2026
సంపుటి: 2 సంచిక: 76
ఆసిఫాబాద్ Asifabad
హైదరాబాద్ Hyderabad
ఎడిటర్ : జాధవ్ రోహిదాష్
Editor: JADAV ROHIDAS
పేజీలు : 04
వెల: రూ.2.00
Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , www.jananinadam.com




2వ పేజీలో...

## నన్ను చంపాలనుకుంటే ఇరాన్ మటాష్...

**వేయి క్షిపణులు ఇరాన్పై ఏకకాలంలో దాడి**
**ఊహించని విధంగా ఇరాన్ను అంతం చేస్తాం**
**సైన్యానికి ఆదేశాలు ఇచ్చి పెట్టాను**

**వాషింగ్టన్, జూలై11:** అమెరికా-ఇరాన్ మధ్య తాత్కాలిక ఒప్పందం కుదిరినప్పటికీ.. ఉద్రిక్తతలు ఏమాత్రం సమసిపోలేదు. రెండుదేశాలు పరస్పరం దాడులు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో ఇరాన్కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో వార్నింగ్ ఇచ్చారు. ఒకవేళ వారు తనను హత్య చేయాలని ప్రయత్నిస్తే.. క్షిపణుల వర్షం తప్పదని హెచ్చరించారు. డొనాల్డ్ ట్రంప్ ఇరాన్కు మరోసారి



## భారత్ -న్యూజిలాండ్ బంధం
# మరింత బలోపేతం

**ఈ ప్రయాణం మున్ముందు మరింత విజయవంతమవుతుంది**
**ప్రవాస భారతీయులు కృషి ఇందుకు ప్రధాన కారణం**
**న్యూజిలాండ్ పర్యటనలో ప్రవాస భారతీయులతో మోడీ**

**ఆక్లాండ్, జులై 11:** భారత్-న్యూజిలాండ్ వాకా(బోటు) ఇప్పుడు నూతన ప్రయాణాన్ని ఆరంభించేందుకు సిద్ధంగా ఉందని, ఇరు దేశాల మధ్య భాగస్వామ్యం మరింత బలోపేతం కానుందని భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రయాణం మున్ముందు మరింత విజయవంతమవుతుందనే పూర్తి నమ్మకం తనకుందన్న మోదీ.. అది తనవల్ల కాదని, అందుకు న్యూజిలాండ్ లోని భారతీయులే కారణమన్నారు. న్యూజిలాండ్లో భారత ప్రధాని నరేంద్ర మోదీ రెండో రోజు పర్యటన కొనసాగింది. శనివారం ఆక్లాండ్లో ఆయన ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు స్నేహం, విశ్వాసం, విలువలు, బలమైన భవిష్యత్తు కోసం పరస్పర నిబద్ధతపై నిర్మితమయ్యా యని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు మోదీ. న్యూజిలాండ్ సంప్రదాయంలో విశిష్ట స్థానం కలిగిన 'వాకా'ను గురించి ప్రస్తావిస్తూ.. 'అదో పడవ మాత్రమే కాదని, ఉమ్మడి ప్రయాణానికి చిహ్నం' అని పేర్కొన్నారు. ఆక్లాండ్ నుంచి వెల్లింగ్టన్ వరకు, క్రైస్ట్చర్చ్ నుంచి క్వీన్స్టన్ వరకు విస్తరించి ఉన్న

## లేబర్ క్యాంపులో గంజాయి విక్రయాలు
## పోలీసుల అదుపులో ఐదుగురు పెడ్లర్లు



**సంగారెడ్డి11:** కొల్లూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మై హోమ్ సయుక్ నిర్మాణ సంస్థ లేబర్ క్యాంపు లో కార్మికులకు గంజాయి విక్రయిస్తున్న ఐదుగురు పెడ్లర్లను పోలీసులు అరెస్ట్ చేసారు. బీహార్ రాష్ట్రం నుండి గంజాయిని తీసుకవచ్చి అమ్మేందుకు ప్రయత్నిస్తుండగ 5.5 కిలోల గంజాయి స్వాదీనం చేసుకున్నారు. బీహార్ రాష్ట్రానికి చెందిన నిందితుల్లో ప్రధాన నిందితుడు అస్సదుల్లా పరారులో ఉండగా మిగతా నలుగురు ఎండి కైఫ్, ఎండి సైఫ్, ఎండి తుఫెల్, ఎండి ఖలీమ్ లపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.



2వ పేజీలో...

## సిద్దిపేట ఎల్వి ప్రసాద్ ఆసుపత్రి
# ప్రజల కంటికి రక్షణ కవచం..

**మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**

**జననినాదం,సిద్దిపేట11:** హరీష్ రావు మాట్లాడుతూ ఎల్వి ప్రసాద్ ఆసుపత్రి ని సద్వినియోగం చేసుకోవాలి ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే నిజమైన అభివృద్ధి నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో ఎల్వి ప్రసాద్ సేవలు అందించాం.డ్రైవర్లు కంటి పరీక్షలు చేపించుకోవాలిఉచితంగా కంటి పరీక్షలు, అద్దాలు ఇప్పించే బాధ్యత నాదిసిద్దిపేట అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకున్నాం.సిద్దిపేట క్యాంపు కార్యాలయం లో ఆటో ఎలక్ట్రీకల్ అసోసియేషన్ వారికి ఉచితంగా కంటి పరీక్షలుపాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయం లో ఆటో ఎలెక్ట్రీకల్ అసోసియేషన్ వారికి ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వారి సౌజన్యం తో ఉచితంగా కంటి పరీక్షల కార్యక్రమం లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. సిద్దిపేట జిల్లా కు చెందిన పేద ప్రజలకు కంటి పరీక్షలు, అవసరమైన ఆపరేషన్లు పూర్తిగా ఉచితంగా నిర్వహించాలని ఉద్దేశ్యం తో సిద్దిపేట లో ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి ని ఏర్పాటు చేసుకున్నామని ఆర్థికంగా సామర్థ్యం ఉన్నవారు చెల్లించవచ్చు, కానీ



# భారత్ లక్ష్యం యుద్ధం కాదు

**ప్రపంచ శాంతి, స్థిరత్వమే మా విధానం**
**భద్రతకు ముప్పు వాటిల్లినందునే ఆపరేషన్ సిందూర్**
**అత్యాధునిక యుద్ధ నౌక ఐఎన్ఎస్ మహేంద్రగిరి జాతికి అంకితం**
**కేంద్ర రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ స్పష్టీకరణ**

**విశాఖపట్నం,జూలై,11:** భారత్ లక్ష్యం యుద్ధం కాదని, ప్రపంచ శాంతి, స్థిరత్వమే తమ విధానమని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఆపరేషన్ సింధూర్ యుద్ధం కాదని, భారత భద్రతకు ముప్పు వాటిల్లితే దేశం ఎలా స్పందిస్తుందో ప్రపంచానికిచూపించిన చర్య అని వ్యాఖ్యానించారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో సముద్ర భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని, భారత్ వ్యతిరేక శక్తులకు అవసరమైన సమయంలో తగిన సమాధానం ఇస్తామని రాజ్నాథ్ సింగ్ హెచ్చరించారు. భారత నౌకాదళంలో అత్యాధునిక యుద్ధ నౌక ఐఎన్ఎస్ మహేంద్రగిరి

## కాళేశ్వరం నీళ్లు
# ఎత్తిపోయడం కుదరదు...

2వ పేజీలో...



**మేడిగడ్డ గేట్లు ఎత్తే ఉంచాలని ఎన్డీఎస్ఎ ఆదేశాలు**
**గేట్లు మూస్తేనే నీరు ఎత్తి పోయడానికి అవకాశం**
**గేట్లు మూస్తే ప్రాజెక్ట్ కొట్టుకు పోతుందని హెచ్చరిక**
**ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఈటెల వ్యాఖ్యలు**
**బిఆర్ఎస్ నేతల సూచనలతోనే మాట మార్చిన ఈటెల**
**జలశక్తి మంత్రిత్వ శాఖను కలిసి అనుమతి తెస్తే అభ్యంతరం లేదు**
**ఈటెల, బిఆర్ఎస్ నేతలకే నిర్వహణ బాధ్యత అప్పగిస్తా**
**మిడిమయా సమావేశంలో సిఎం రేవంత్ స్పష్టీకరణ**

**హైదరాబాద్,జులై 11:** కాళేశ్వరం విషయంలో తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టాలని బీజేపీ నేతలు కుట్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు. మాజీమంత్రి హరీశరావు సూచనల మేరకే ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడారని ఆరోపించారు. కాళేశ్వరంపై ఎంపీ ఈటల అవాస్తవాలు చెప్పారని ధ్వజమెత్తారు. ఎంపీ ఈటల అంటే తమకు గౌరవమేనని తెలిపారు. ఆ వ్యాఖ్యలతో ఈటల తన గౌరవం పోగొట్టుకున్నారని విమర్శించారు. ప్రజలకు వాస్తవాలు తెలిపేందుకే తాము ప్రయత్నిస్తున్నామని అన్నారు. శనివారం మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, ప్రజలను తప్పుదోవ పట్టించేలా బిఆర్ఎస్ నేతలు, ఎంపీ ఈటెల చేస్తున్న ప్రకటనలు దారుణమని అన్నారు. డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ కూడా మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఎన్ఐఎస్ఎ ఇచ్చిన నివేదిక, అదేశాల మేరకు తాము నడుచుకుంటున్నామని స్పష్టం చేశారు. కేంద్రంలో పలుకుబడి ఉన్న బిజెపి ఎంపిగా ఈటెల రాజేందర్ జలశక్తి మంత్రిత్వ శాఖను కలిసి, ఎన్డీఎస్ఎ అధ్వర్యంలో కాళేశ్వరం నీటిని ఎత్తి పోస్తే తమకు అభ్యంకారం లేదని తేల్చి చెప్పారు. ఎన్ఎస్ను కలసి నీటిని ఎత్తి పోసేందుకు అనుమతి తెస్తే అందుకు ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం ఉండబోదన్నారు. ఎన్డీఎస్ఎ ఆదేశాల మేరకు మేడిగడ్డ గేట్లు ఎత్తే ఉంచామని అన్నారు. మేడిగడ్డ గేట్లు మూస్తేనే కన్నెపల్లి వద్ద పంపులు నడపడానికి వీలుంటుంద న్నారు. అలా కాకుండా పారుతున్న వీటని ఎత్తిపోయడం సాధ్యం కాదన్నారు. ఇకపోతే పట్టిసీమ కోసం నీటిని వదులుతున్నామని చేస్తున్న ఆరోపణల సైనా సిఎం మండిపడ్డారు. పోలవరం పూర్తి చేసుకునే వరకు పట్టిసీమను కట్టుకున్న విషయం ఆనాటి మంత్రి హరీష్ రావుకు తెలియదా అన్నారు.




2వ పేజీలో...

## హైదరాబాద్ నుంచి
# ఎమిరేట్స్ ఎ-380 సర్వీసు

**హైదరాబాద్,11:** హైదరాబాద్ నుంచి ఎమిరేట్స్ ఎ-380 సర్వీసులను ప్రారంభించడానికి ఎమిరేట్స్ విమానయాన సంస్థ సుముఖత వ్యక్తం చేసింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని ఎమిరేట్స్ విమానయాన సంస్థ (ఇండియా - నేపాల్) వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సర్హన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమిరేట్స్ విమానయాన సంస్థ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వారు ముఖ్యమంత్రి తో భేటీ అయ్యారు. హైదరాబాద్లో ఎమిరేట్స్ ఎ-380 సర్వీసులను ప్రారంభించడంతో పాటు సంస్థ విమాన సర్వీసులను మరిన్ని పెంచాలని ముఖ్యమంత్రి కోరారు.

## షాబాద్ హత్యల ఘటన అత్యంత దారుణం

**నిందితుడికి బెయిల్ రాకుండా ఎందుకు అడ్డుకోలేదు**
**ఇది ముమ్మాటికీ ప్రభుత్వ వైఫలమే అన్న కెటిఆర్**

**హైదరాబాద్,జులై 11:** పోక్సో కేసు పెట్టారనే కక్షతో రంగారెడ్డి జిల్లా షాబాద్ లో ఆరుగురిని హత్య చేసిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ ఘట నపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. షాలాద్లో జరిగిన సంఘటన అతి దారుణమైంది. అందరం కూడా కలత చెందే ఒక దరిద్రమైన వార్త అని






## కోదాడ నియోజకవర్గ కేంద్రంలో 17 కోట్లతో ఆర్టీసీబస్ స్టేషనన్ శంకుస్థాపన

**మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**కోదాడ 11:** కోదాడ నియోజకవర్గ కేంద్రం అధునాతన హంగులతో నూతన ఆర్టీసీ బస్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసుకొని భూమిపూజ చేసుకున్న సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. ప్రజా పాలన ప్రభుత్వం రాగానే రాష్ట్రంలో ముఖ్యమైన ప్రాంతాల్లో ఆర్టీసీ బస్ స్టేషన్ లను నిర్మించడానికి ప్రత్యేక ప్రణాళిక ద్వారా ముందుకు పోతున్నాం. ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడగానే 48 గంటల్లో మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాం. ఇప్పటివరకు 327 కోట్ల మంది మహిళలు జీరో టికెట్స్ ఉపయోగించుకున్నారుదాదాపు 11400 కోట్ల పైన ఉచిత ప్రయాణం చేసి డబ్బులు ఆదా చేసుకున్నారు రాష్ట్రంలో మహిళలు ఎక్కడికి వెళ్లాలన్నా ఉచితంగా బస్సు ప్రయాణం చేస్తున్నారు. రాష్ట్రంలో 65 లక్షల మంది ఆర్టీసీలో ప్రతిరోజు ప్రయాణం చేస్తుంటే అందులో 35 లక్షల మంది అక్కా చెల్లెల్లు ఉచితంగా



## పేదల కన్నీళ్లు తుడవడమే
# ప్రభుత్వ లక్ష్యం'

**- సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**ఖమ్మం ,11:** ఆపదలో ఉన్న ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, పేదల కన్నీళ్లు తుడవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 129 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.35,91,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులతో పాటు, ఖమ్మం రూరల్ మండలానికి చెందిన మూడు కళ్యాణలక్ష్మి చెక్కులను శనివారం ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. నిరుపేదలకు వైద్య ఖర్చుల భారం కాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధిని వేగంగా అందిస్తున్నామన్నారు. అలాగే ఆడబిడ్డల పెళ్లిళ్లకు కళ్యాణలక్ష్మి పథకం ఎంతో ఆసరాగా నిలుస్తోందని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి , స్థానిక కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బోటు ప్రమాదంలో తెలుగువారి మృతి

### సహాయ కార్యక్రమాలకు సీఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్ 11:** వియత్నాం పర్యటనకు వెళ్లిన తెలుగు రాష్ట్రాలకు చెందిన కొందరు పర్యాటకులు అక్కడ బోటు ప్రమాదంలో మరణించారనే సమాచారంపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్రగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. వియత్నాంలోని ఫూ క్వాక్ ద్వీపంలో పర్యటనకు వెళ్లిన భారతీయులు బోటు ప్రమాదంలో మరణించారన్న సమాచారంపై ముఖ్యమంత్రి వెంటనే అధికారులను అప్రమత్తం చేశారు.ప్రమాద వివరాలను తెలుసుకోవడంతో పాటు సహాయక చర్యలను ముమ్మరం చేయడంలో కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖతో పాటు వియత్నాంలోని భారతీయ ఎంబసీ కార్యాలయ అధికారులతో సంప్రదింపులు జరిపి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ని ఆదేశించారు.ఈ ప్రమాదంలో తెలుగువారు ఉన్నారని ప్రాథమిక సమాచారం అందిన నేపథ్యంలో పూర్తి సమాచారం తీసుకోవాలని, ఈ ఘటనలో క్షతగాత్రులకు అవసరమైన వైద్యం అందించడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. బాధితులకు ప్రభుత్వం పూర్తిగా అండగా ఉ ంటుందని ముఖ్యమంత్రి తెలిపారు.




# నన్ను చంపాలనుకుంటే ఇరాన్ మటాష్...

మొదటిపేజీ తరువాయి...

'ట్రూత్' ద్వారా వెల్లడించారు. నన్ను హత్య చేయాలని ఇరాన్ ప్రయత్నిస్తే భారీ విధ్వంసం తప్పదు. 1,000 క్షిపణులు ఇప్పటికే లక్ష్యాలను గురిపెట్టి సిద్ధంగా ఉన్నాయి. అంతటితోనే ఆగదు.అవసరమైతే మరిన్ని దాడులు జరుగుతాయి. ఇప్పటికే ఈ విషయమై సైన్యానికి ఆదేశాలు అందాయి. ఇరాన్లోని అన్ని ప్రాంతాలను ధ్వంసం చేయడానికి అమెరికా సైన్యం సిద్ధంగా ఉ ంది' అని ట్రంప్ హెచ్చరించారు. తనపై ఇరాన్ హత్యాయత్నం చేసే అవకాశం ఉందని గతంలో కూడా ట్రంప్ ఆరోపించారు. అలాంటి ప్రయత్నం జరిగితే అమెరికా ప్రతిస్పందన అత్యంత తీవ్రంగా ఉంటుందని, ఇరాన్ కీలక సైనిక స్థావరాలపై భారీ దాడులు జరుగుతాయని స్పష్టం చేశారు. కాగా, ఇప్పటికే హోర్ముజ్ జలసంధి, అణు ఒప్పందం వంటి అంశాలపై ఉద్రిక్తతలు కొనసాగుతున్న సమయంలో ఈ హెచ్చరికలు పరిస్థితిని మరింత సంక్లిష్టం చేసే అవకాశం కనబడుతోంది. ఇరాన్లోని అన్ని ప్రాంతాలను పూర్తిగా ధ్వంసం చేయడానికి తమ సైన్యం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. అంతకుముందు మీడియాతో మాట్లాడుతూ ట్రంప్ ఇదే తరహా వ్యాఖ్యలు చేశారు. తనను చంపడంలో ఆ దేశం సఫలమైతే.. తదుపరి ఏం చేయాలన్నదానిపై ఇప్పటికే సూచనలు జారీ చేశానన్నారు. 'ఏదైనా జరిగితే.. ఇంతకు ముందెన్నడూ లేనంత భారీ స్థాయిలో ఇరాన్ పై బాంబుల వర్షం కురిపించాలని నేను సూచనలు జారీ చేశా. అయితే టెహ్రాన్ నన్ను చంపడంలో విఫలమవుతుందని ఆశిస్తున్నా అని పేర్కొన్నారు. హర్మూజ్లో ప్రయాణిస్తోన్న నౌకలపై ఇరాన్ దాడులు చేయడం.. ఆ వెంటనే ఆ దేశంపై అమెరికా క్షిపణుల వర్షం కురిపించడంతో మరోసారి పశ్చిమాసియాను యుద్ధమేఘాలు కమ్మేశాయి. ఈ క్రమంలోనే డీల్ ముగిసిందంటూ ట్రంప్ ప్రకటన చేశారు. దాంతో.. ఇప్పటికే అంగీకరించిన అంశాల్లో వేటినైనా ఉల్లంఘిస్తే ప్రతిచర్య తప్పదని ఇరాన్ హెచ్చరించింది. చర్చలను కొనసాగించాలని తాము కోరినట్లు ట్రంప్ చేసిన వ్యాఖ్యలను కూడా ఖండించింది. తాము లొంగిపోవడంతోనే యుద్ధం ముగియదని ఇరాన్ పార్లమెంటర్ స్పీకర్ ఘాలిబఫ్ పేర్కొన్నారు. యుద్ధాన్ని ముగించడం ప్రపంచ దేశాలకు ప్రాధాన్యాంశం. ఇరాన్ లొంగిపోవడంతో ఎప్పటికీ ఈ యుద్ధం ముగిసిపోదని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి. అమెరికన్లు ఎప్పుడైతే అవగాహన ఒప్పందాన్ని ఉల్లంఘిస్తారో.. అప్పుడు మమ్మల్ని మేము రక్షించుకోవడానికి సిద్ధంగా ఉంటాం అని వెల్లడించారు. అలాగే యుద్ధానికి సిద్ధంగా ఉన్నవారే.. అమెరికాతో చర్చలు జరపగలరని వ్యాఖ్యానించారు.

# భారత్ -న్యూజిలాండ్ బంధం మరింత బలోపేతం

మొదటిపేజీ తరువాయి...



ఘాటైన హెచ్చరిక జారీ చేశారు. తనపై హత్యా యత్నం చేయడానికి ఇరాన్ ప్రయత్నిస్తే, ఆ దేశంపై క్షిపణుల వర్షం తప్పదని వార్నింగ్ ఇచ్చారు. తాము ఇప్పటికే 1,000 క్షిపణులను సిద్ధం చేసి ఉ ంచామని ఆయన పేర్కొన్నారు. అవసరమైతే వేల క్షిపణులతో భారీ ప్రతీకార దాడులు జరుగుతాయని ట్రంప్ తన సామాజిక మాధ్యమ వేదిక భారతీయ సమాజమే ఈ స్వర్ణయుగ ప్రయాణానికి నిజమైన నావికులని కొనియాడారు. భారతీయుల ప్రతిభను గుర్తించి సరైన అవకాశాలు కల్పించే అద్భుత దేశం న్యూజిలాండ్ అని అన్నారు. ఎయిర్ న్యూజిలాండ్ సీఈఓగా నిఖిల్ రవిశంకర్, గవర్నర్ జనరల్ గా ఆనంద్ సత్యానంద్, క్రికెట్లో లో రచిన్ రవీంద్ర, ఇష్ సోధి, అజాజ్ పటేల్ వంటి భారత సంతతి వ్యక్తులు రాణించడమే ఇందుకు నిదర్శనమని చెప్పారు. అలాగే ఆ దేశంలోని పలు ప్రాంతాలకు బాంబే హిల్స్, కోరమాండల్, కలకత్తా స్ట్రీట్, ఢిల్లీ క్రెసెంట్, అమృత్సర్ స్ట్రీట్ వంటి భారతీయ పేర్లుండటాన్ని ఇరు దేశాల మధ్య ఉన్న అనుబంధానికి సంకేతమని పేర్కొన్నారు. ఈ దేశంతో తనకు 30 ఏళ్ల అనుబంధం ఉందని గుర్తుచేసిన మోదీ.. రాజకీయాల్లోకి రాకముందే న్యూజిలాండ్ను సందర్శించే అవకాశం వచ్చిందని చెప్పారు. నాడు ఓ న్యూజిలాండ్ వాసి తనకు మఫ్లర్, టోపీ, బ్లౌజులు కానుకగా ఇచ్చిన విషయాన్ని స్మరించుకున్నారు. ఆ మఫ్లర్ను ఇప్పటికీ జాగ్రత్తగా భద్రపరుచుకున్నానని, అందులో న్యూజిలాండ్ దేశీయుల ప్రేమనూ అంతే ఆప్యాయంగా కాపాడుకుంటున్నట్లు చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా ఆ దేశ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్ సహా ప్రభుత్వ ప్రతినిధులు, లేబర్ పార్టీ నాయకులకు మోదీ కృతజ్ఞతలు తెలిపారు. భారత్ - న్యూజిలాండ్ బంధాలకు అక్కడి అన్ని రాజకీయ పార్టీలు మద్దతివ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత ఉ న్నతస్థాయికి తీసుకెళ్లడంలో ఎన్ఆర్ఐల పాత్ర కీలకమని స్పష్టం చేశారు.

# ఆరుగురిని చంపిన పోక్సో కేసు నిందితుడు

### ఘటనలో కన్నబిడ్డలు భార్య కుడా బలి
### కేసు పెట్టిన బాలికను పొలంలోకి తీసుకువెళ్లి రేప్ చేసి దారుణ హత్య ,, షాబాద్ లో ఘటన



**హైదరాబాద్ 11:** షాబాద్ మండలం దైవాలగూడలో ఆరుగురి హత్య కేసులో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. హత్యకాండకు తెగబడింది పోక్సో కేసులో రెండు నెలల్లో బెయిల్పై విడుదలైన నిందితుడుగా గుర్తించారు. మే 16వ తేదీన పోక్సో కేసులో బాధిత బాలిక తల్లి ఫిర్యాదు చేయగా, పోలీసులు మే 26వ తేదీన రిమాండుకు తరలించారు.నిందితుడు రాజ్ కుమార్ కేవలం రూ.20,000 పూచీకత్తుతో రెండు నెలల్లోనే బెయిల్ రావడంతో, బయటికి వచ్చి ఆరుగురిని కిరాతకంగా హతమార్చాడు. బెయిల్పై తిరిగి వచ్చిన అనంతరం తనపై పోక్సో కేసు పెట్టారని కక్షతో నిందితుడు ఉన్మాదిగా మారాడు. కేసు పెట్టిన బాలికతో పాటు, బాలిక తల్లి, బాలిక నానమ్మలతో పాటు, తన భార్య సరిత, తన ఇద్దరు పిల్లలను కూడా దారుణంగా హతమార్చాడు. కేసు పెట్టిన బాలికను పొలంలోకి తీసుకెళ్లి రేప్ చేసి చంపినట్టు సమాచారం.ఈ విషయం తెలిసి రాజ్ కుమార్ తల్లిదండ్రులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎస్.పి.ఎం యూనియన్ గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలి

### - గోగార్ల తిరుపతి, టి.యు.సి.ఐ రాష్ట్ర అధ్యక్షులు



**జననినాదం,ఆసిఫాబాద్,కాగజ్‌నగర్,11:** సిర్పూర్ పేపర్ మిల్స్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు గోగార్ల తిరుపతి డిమాండ్ చేశారు.కాగజ్‌నగర్‌లో జేఏసీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ ఎస్.పి.ఎం యూనియన్ గుర్తింపు ఎన్నికల కోసం కార్మికులు 50 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారని తెలిపారు. అయినా యాజమాన్యం మొండి వైఖరితో వ్యవహరిస్తూ ఎన్నికలు నిర్వహించడం లేదని విమర్శించారు.స్థానిక ప్రజాప్రతినిధులు కార్మికుల పక్షాన నిలిచి యూనియన్ గుర్తింపు ఎన్నికలు జరిగేలా చూడాలని కోరారు. ప్రభుత్వం, యాజమాన్యం వెంటనే చొరవ తీసుకొని ఎన్నికలు జరిపి కార్మికులకు న్యాయం చేయాలని అన్నారు..

# కోదాడ నియోజకవర్గ కేంద్రంలో 17 కోట్లతో ఆర్టీసీబస్ స్టేషనన్ శంకుస్థాపన

మొదటిపేజీ తరువాయి...



బస్సు ప్రయాణం చేస్తున్నారురాఖీ పౌర్ణమి రోజు చరిత్రలో నిలిచిపోయే విధంగా అక్క చెల్లెలు ప్రయాణం చేశారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమం, సంస్థ అభివృద్ధి ప్రయాణికుల సౌలభ్యం మూడు అంశాలు ప్రాధాన్యత గా నడుస్తుంది కొత్త నియామకాలు చేపడుతున్నాము కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నాము కారుణ్య నియమాకాలు చేపట్టాం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆర్టీసీ కి సహకారం అందిస్తున్నారు.తెలంగాణ ఆర్టీసీని దేశంలోనే నంబర్-1 ప్రజా రవాణా సంస్థగా తీర్చిదిద్దుతాం దేశంలోనే ఎక్కడ లేని విధంగా మహిళలు ఉచితంగా ప్రయాణం చేయడమే కాదు మహిళలను ఆర్టీసీ బస్సులకు యజమానులను చేసిన ఘనత ప్రభుత్వంది.గ్రామ గ్రామాన ఎక్కడ బస్సులు అవసరం ఉంటే అక్కడికి బస్సులు నడుపుతుంది.ఉత్తమ్ కుమార్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడు గా ఉన్నప్పుడు నేను వర్కింగ్ ప్రెసిడెంట్ గా పని చేశా సీనియర్ రాజకీయ నాయకులు నిరంతరం మీకోసం పని చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి,ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి,జిల్లా కలెక్టర్,ఇతర ముఖ్య నేతలు,అధికారులు పాల్గొన్నారు.

# సిద్దిపేట ఎల్వి ప్రసాద్ ఆసుపత్రి ప్రజల కంటికి రక్షణ కవచం..

మొదటిపేజీ తరువాయి...

పేదలకు మాత్రం ఎలాంటి భారం లేకుండా చికిత్స అందించేందుకు ఆసుపత్రి ఎంతో ఉపయోగ పడుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. హైదరాబాద్‌కు వెళ్లే స్థోమత లేని ఎంతో మంది మన మధ్య ఉన్నారు. అలాంటి వారికి ఇక్కడే నాణ్యమైన వైద్యం అందించాలన్నదే ఈ కేంద్రం ప్రారంభించిన ముఖ్య ఉద్దేశం. ఇప్పటికే అనేక మందికి చికిత్సలు, ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించామని చెప్పారు. ముఖ్యంగా మోటార్‌బైక్, బస్సు డ్రైవర్లు, మెకానిక్‌లు, ఎలక్ట్రిషియన్‌లు వంటి వృత్తుల వారికీ ఈ సేవలు ఎంతోఉపయోగ పడుతున్నాయి.40 ఏళ్ల వయస్సు దాటిన తర్వాత చాలామందికి కంటి సమస్యలు వస్తుంటాయి. కానీ చాలా మంది పరీక్షలు చేయించుకోవడాన్ని నిర్లక్ష్యం చేస్తుంటారు. అందుకే ప్రతి ఒక్కరూ తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలి.

# హైదరాబాద్ నుంచి ఎమిరేట్స్ ం-380 సర్వీసు

మొదటిపేజీ తరువాయి...

తెలంగాణలో వరంగల్, ఆదిలాబాద్ రెండు కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు కాబోతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి వాటి ప్రాధాన్యతను వివరిస్తూ, తెలంగాణలో ఎమిరేట్స్ ఓఖీా ఆపరేషన్స్‌ను కొనసాగించాలని కోరారు. విమాన సర్వీసులకు కావలసిన అన్ని రకాల సౌకర్యాలను కల్పించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.గచ్చిబౌలి స్పోర్ట్స్ యూనివర్సిటీలో క్రీడాకారులకు శిక్షణ అందించేందుకు స్పాన్సర్‌షిప్ విషయంలో కూడా ఎమిరేట్స్ ముందుకు రావాలని ముఖ్యమంత్రి కోరారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తి మేరకు హైదరాబాద్ నుంచి ఎమిరేట్స్ సర్వీసులను ప్రారంభించడానికి మహమ్మద్ సర్హాన్ సానుకూలతను వ్యక్తం చేశారు. అలాగే క్రీడాకారులను ప్రోత్సహించే విషయంలో స్పాన్సర్‌షిప్ అందించడంపైన వారు సానుకూలంగా స్పందించారు.

# భారత్ లక్ష్యం యుద్ధం కాదు

మొదటిపేజీ తరువాయి...

చేరడం దేశ భద్రతకు మరింత బలోపేతం చేస్తుందని అన్నారు. విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమంలో ఐఎన్ఎస్ మహేంద్రగిరిని జాతికి అంకితం చేసిన ఆయన.. ఇది భారత నౌకాదళ శక్తిని మరింత పెంచే కీలక అడుగని పేర్కొన్నారు. భారత సముద్ర భద్రతలో విశాఖపట్నం కీలక కేంద్రంగా ఎదిగిందని రాజ్నాథ్ సింగ్ అన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దూరదృష్టితో రాష్ట్రంలో ఏరోస్పేస్, రక్షణ రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని ప్రశంసించారు. దేశ రక్షణ సామర్థ్యాన్ని మరింత పెంచే దిశగా అత్యాధునిక సాంకేతికతపై దృష్టి సారించామని తెలిపారు. ఐదో తరం ఎయిర్ క్రాఫ్ట్ క్యారియర్ టెక్నాలజీతో పాటు అండర్వాటర్ టార్పెడో వ్యవస్థలను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. కర్నూలును దేశంలో ప్రముఖ డ్రోన్ హబ్ తీర్చిదిద్దే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అడ్వాన్స్డ్ షిప్ టెక్నాలజీ, డ్రోన్ టెక్నాలజీ, పూర్తి స్థాయి నిఘా వ్యవస్థలతో భారత సాయుధ దళాలను ఆధునీకీకరిస్తున్నామని రాజ్నాథ్ సింగ్ తెలిపారు. కొత్త సాంకేతికత యుద్ధ అవసరాలకే కాకుండా విపత్తుల సమయంలో ఇతర దేశాలకు సహాయం చేయడంలో కూడా ఉ పయోగపడుతుందని పేర్కొన్నారు. మారిటైమ్ విజన్-2030 అమలులో భాగంగా సముద్ర రంగ అభివృద్ధికి ప్రత్యేక మారిటైమ్ డెవలప్మెంట్ ఫండ్ ఏర్పాటు చేశామని తెలిపారు. షిప్బిల్డింగ్ రంగంలో ఎంఎస్ఎంఈలు, స్టార్టప్లకు మరిన్ని అవకాశాలు కల్పిస్తున్నామని, భారతన్ను ప్రపంచ స్థాయి షిప్బిల్డింగ్, మెరిటైమ్ ఇన్నోవేషన్ హబ్ గా తీర్చిదిద్దడమే లక్ష్యమని చెప్పారు. ప్రపంచ స్థాయి మెరిటైమ్ ఎకోసిస్టమ్ నిర్మాణం దిశగా ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందని రాజ్నాథ్ సింగ్ వెల్లడించారు. భవిష్యత్తులో యుద్ధాలు కృత్రిమ మేధతో జరుగుతాయని, కానీ దేశం పట్ల ప్రేమ, సుశిక్షితులైన సైనికులు, సమర్థవంతమైన సైనిక సత్తా ఉ ంటే యుద్ధాలను గెలవవచ్చు అని రాజ్నాథ్ పేర్కొన్నారు. భారత రక్షణ, ఏరోస్పేస్ ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ కొత్త శక్తికేంద్రంగా మారినట్లు ఆయన తెలిపారు. కొత్త టెక్నాలజీలు, సంప్రదాయ విధానాలు ఒకటికి ఒకటి వేరు కాదు అని, ఒకదానిపై ఒకటి ఆధారపడుతాయని, పోటీపడుతాయని, సంప్రదాయ ఎం-లాట్ఫామ్లు లేకుండా.. కొత్త టెక్నాలజీ అసంపూర్ణంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ యుద్ధనౌకలోని 75 శాతానికి పైగా భాగాలు స్వదేశీ సాంకేతికతతో రూపొంది ంచబడ్డాయి. భారతదేశంలోనే వీటిని తయారు చేశారు. భారతదేశ రూపకల్పన సామ ర్థ్యం, తయారీ నైపుణ్యం, ఆత్మనిర్భర్ భారత్ సంకల్పం, అలాగే దేశ రక్షణ రంగంలో పెరుగుతున్న స్వదేశీ శక్తికి ఇది సజీవ నిదర్శనమని మంత్రి రాజ్నాథ్ అన్నారు. మజగావ్ డాక్ షిప్ బిల్డర్స్ లో ఐఎన్ఎస్ మహేంద్రగిరిని నిర్మించారు. బరాక్, బ్రహ్మోస్ వంటి అత్యాధునిక క్షిపణి వ్యవస్థలతో సముద్రం, గగనతలంలోని లక్ష్యాలను సమర్థవంతంగా ఛేదించే సామర్థ్యం ఈ యుద్ధనౌకకు ఉందని అధికారులు వెల్లడించారు

# కాళేశ్వరం నీళ్లు ఎత్తిపోయడం కుదరదు...

మొదటిపేజీ తరువాయి.

కావాలనే బురదజల్లే ప్రయత్నాలు చేయడంపై మండిపడ్డారు. డ్డారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో నీటిని ఎత్తి ప ఓయడం కుదరదని సిఎం తేల్చారు. ఒకవేళ గేట్లు మూస్తే భద్రాచలం వరకు ముంపు తప్పదని ఎన్ఎస్ఎ తెలిపిందని అన్నారు. కేసీఆర్ హయాంలో 2019 జూన్ 21వ తేదీన కాళేశ్వరం ప్రారంభించాక, జేసీఆర్ హయాంలోనే మేడిగడ్డ లోపాలు బయటపడ్డాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ప్రారంభించిన 11 నెలల్లోనే లోపాలు బయటపడ్డాయని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ బ్యారేజ్ నిర్మాణంలో లోపాలు ఉన్నాయని.. 2020 మే 18వ తేదీన ఈఈ రమణారెడ్డి కేసీఆర్ ప్రభుత్వానికి లేఖ రాశారని ప్రస్తావించారు.

లోపాలు సవరించాలని అప్పట్లోనే ఇంజినీర్లు సూచించారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో నిర్లక్ష్యంతో లోపాలు పెరిగి పెద్దవై బ్యారేజ్ కుప్పకూలిందన్నారు. 2022 జులై 14వ తేదీన వరదలకు కన్నెపల్లి పంప్ హౌస్ దెబ్బతిందని చెప్పారు. ఇప్పటికీ కన్నెపల్లి పంప్ హౌస్ వినియోగంలోకి రాలేదని తెలిపారు. 2028 అక్టోబర్ 21వ తేదీన మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయిందని ప్రస్తావించారు. మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటుపై కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే గుర్తుచేశారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు నీటి నిల్వకు అనుకూలం కావనితేల్చిచెప్పిందని అన్నారు. ప్లానింగ్, డిజైనింగ్, నిర్మాణం, నిర్వహణ లోపాలపై.. గతంలోనే ఎన్డీఎస్ఏ కమిటీ నివేదిక ఇచ్చిందని ప్రస్తావించారు. ప్రాథమిక, తుది నివేదికల్లో ఎన్డీఎస్ఏ అదే విషయం చెప్పిందని అన్నారు. లోపాలు సవరించాలని నిపుణులు చెప్పినా ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. మొదట్లోనే స్పందించకపోవడంతో ఈ సమస్య పెద్దది అయిందని చెప్పుకొచ్చారు. వీఆర్ఎస్ నేతలు కేసీఆర్, హరీశ్రీ రావు, తమ ప్రభుత్వంపై పదేపదే అబద్దాలు ప్రచారం చేశారు.

# షాబాద్ హత్యల ఘటన అత్యంత దారుణం

మొదటిపేజీ తరువాయి.




కేటీఆర్ అన్నారు. పోడ్సో లాంటి ఘటన జరిగిన తర్వాత, ఒక మైనర్ బావిడ మీద అత్యాచారం జరిగిన తర్వాత వారికి బెయిల్ అవ్వడం.. బెయిల్ ఇచ్చే క్రమంలో న్యాయమూర్తుల దగ్గర ప్రభుత్వం తన వాదనలను పటిష్టంగా వినిపించకపోవడం వల్లనే ఈ పరిస్థితి వచ్చిందని అనుకుంటున్నానని అన్నారు.. ఏ అమ్మాయి మీదైతే అత్యాచారం జరిగిందో.. అమ్మాయి, కుటుంబసభ్యులు భయపడుతూ దయచేసి ఆ దుర్మార్గుడి బెయిల్ ఇవ్వొద్దు అని చెప్తుంటే కూడామీరు పెడచెవిన పెట్టి కోర్టులో న్యాయమూర్తికి సరిగ్గా దుర్మార్గం నివేదించకపోవడం జరిగిందన్నారు. షాబాద్ లో జరిగిన ఆరు హత్యలు ముమ్మాటికి ప్రభుత్వ హత్యలు.. ప్రభుత్వ నిర్లక్ష్యంతో జరిగిన హత్యలేనని కేటీఆర్ అన్నారు. ఈ ఆరుగురి హత్యకు కచ్చితంగా హోంశాఖ వైఫల్యం, నిందితుడికి బెయిల్ వచ్చేలా నిర్లక్ష్యంగా వాదించిన న్యాయవాదుల వైఫల్యమే కారణమన్నారు. రేవంత్ రెడ్డి కచ్చితంగా సమాధానం చెప్పాలి. ఇట్లాంటి దుర్మార్గులకు బెయిల్ ఎందుకు ఇస్తున్నరు. ఏ కారణం చేత వాళ్లకు బెయిల్ ఇచ్చి ఈ మానవ మృగాలను సమాజంలోకి మీరు వదులుతున్నారు. ఎవరు బాధ్యులు.. అని కేటీఆం అడిగారు. ఓ ఆడపిల్ల తండ్రిగా అడుగుతున్నా.. ఎంత బాధ అవుతది.. అఘాయిత్యం జరుగడమే ఘోరమంటే.. అఘాయిత్యం జరిగిన తర్వాత పబ్లిక్ గా వచ్చి చెప్పుకోవడమే భయంకరమైన పరిస్థితి అంటే దాని మీదికెల్లి ఇవాళ ఆ మానవ మృగాలకు బెయిళ్లు ఇచ్చి వాళ్ల పలుకుబడి, డబ్బులను ఉపయోగించుకొని అఘాయిత్యాలు చేస్తుంటే సిగ్గులేకుండా పబ్లిక్ ప్రాసిక్యూటర్లు నోరు మూసుకుని కూర్చుని.. ఏ ధైర్యంతో రేపటి రోజున ఆడపిల్లలు ఏదున్నా జరిగితే బయటకు పచ్చిఫిత్యాడు చేస్తరని పశ్నించారు. తల్లిదండ్రులు భయపడరా.. సిగ్గుండాలి ర ప్రభుత్వాని సీఎం రేవంత్ రెడ్డికి అని ఫైర్ అయ్యారు.

# జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.

**మంత్రి జూపల్లి**
**పోడు రైతులను ఇబ్బంది పెట్టొద్దు..**
**పిల్లల చదువులపై దృష్టి సారించాలి**
**కెరమెరి లో విఓ భవనం..**
**వాంకిడి, మానిక్ గూడ జీపి భవనాలు ప్రారంభించిన మంత్రి**



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి జూలై 11:** జిల్లాల సమగ్ర అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఆబ్కారీ, మద్యనిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం ఆసిఫాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, గిరిజన సంక్షేమం, పేదలకు గృహ నిర్మాణం వంటి అన్ని రంగాలకు ప్రభుత్వం సమాన ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు.

ఆసిఫాబాద్ మండలం మానిక్‌గూడ, వాంకిడి మండలం కోమటిగూడ గ్రామాల్లో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలను మంత్రి ప్రారంభించారు. గ్రామస్థాయిలో ప్రజలకు పారదర్శకంగా, మెరుగైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు. కెరమెరి మండలం ధనోరాలో రూ.10 లక్షలతో నిర్మించిన మహిళా సమాఖ్య భవనాన్ని ప్రారంభించి, మహిళా సంఘాలు స్వయం ఉపాధి అవకాశాలను వినియోగించుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని పిలుపునిచ్చారు.

ఆసిఫాబాద్ మండలం అడ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన మంత్రి, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు....

**పోడు రైతులను ఇబ్బంది పెట్టొద్దు...**

కెరమెరి మండలం సుర్దాపూర్ గ్రామ పోడు రైతులు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా స్పందించారు. 2005కు ముందు నుంచి సాగులో ఉన్న పాత పోడు భూముల విషయంలో రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని అధికారులకు సూచించారు. అదే సమయంలో కొత్తగా అటవీ భూములను ఆక్రమించి పోడు సాగు చేయరాదని స్పష్టం చేశారు. గిరిజనేతర రైతుల సమస్యలపై అధికారులతో చర్చించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సుర్దాపూర్ భూ సమస్యపై జిల్లా, అటవీశాఖ అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు.

**పిల్లల చదువుపై దృష్టి పెట్టాలి..**

భూములు, ఆస్తుల కంటే పిల్లల భవిష్యత్తే ముఖ్యమని మంత్రి అన్నారు. వారిని ఉన్నత విద్య చదివించి మంచి స్థానాల్లో నిలబెట్టడం ప్రతి తల్లిదండ్రి బాధ్యత అని చెప్పారు. విద్య ద్వారానే కుటుంబాలు, గ్రామాలు, సమాజం అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో కలెక్టర్ కె.హరిత, ఎస్పీ నితికా పంత్, అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్, ఎమ్మెల్సీ దండే విఠల్, ఎమ్మెల్యే కోవ లక్ష్మి, డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ, నియోజకవర్గ ఇంచార్జీ అజ్మీరా శ్యాం నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల్ల డీర్డీఓ దత్తారావు, తో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు



## ఎస్.ఐ.ఆర్. పై కాంగ్రెస్ శ్రేణులకు అవగాహన కల్పించిన మంత్రి జూపల్లి

**- డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క**



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి జూలై 11:** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై అవగాహన కార్యక్రమం జిల్లా కేంద్రంలోని వద్దేపల్లి గార్డెన్‌లో శనివారం జరిగింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ ప్రజాస్వామ్యానికి కీలకమని అన్నారు. అర్హుల పేర్ల నమోదు, అనర్హుల తొలగింపు, తప్పుల సవరణలో కాంగ్రెస్ బీఎల్‌ఏలు చురుకుగా పనిచేయాలని సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లో అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాల బీఎల్‌ఏలు బాధ్యతగా పనిచేసి ప్రతి అర్హుడికి ఓటు హక్కు దక్కేలా చూడాలని కోరారు.కార్యక్రమంలో ఎంపీ వంశీ కృష్ణ, ఎమ్మెల్సీ దండే విఠల్, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అనిల్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్లు, డీసీసీ కార్యవర్గ సభ్యులు, బీఎల్‌ఏలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బీసీ వెల్ఫేర్ టెండర్లలో అక్రమాలు

**జైభీమ్ యూత్ నాయకులు**
**రీ-టెండర్లకు డిమాండ్**
**జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి**



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి జూలై 11:** మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ నివాస విద్యాసంస్థల సంస్థ టెండర్ల ప్రక్రియలో తీవ్ర అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలు చోటుచేసుకున్నాయని జైభీమ్ యూత్ నాయకులు ఆరోపించారు. టెండర్ ప్రక్రియను వెంటనే రద్దు చేసి పారదర్శకంగా రీ-టెండర్లను నిర్వహించాలని కోరుతూ శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మట్‌కు వినతిపత్రం అందజేశారు. జూన్ 16న టెండర్ బాక్సులు తెరిచిన అనంతరం వాటిని జూలై 7 వరకు దాదాపు 21 రోజుల పాటు తాళం వేయకుండా ఉంచారని, దీంతో టెండర్ పత్రాల భద్రత ప్రశ్నార్థకంగా మారిందని ఆరోపించారు. ఈ నిర్లక్ష్యంతో బిడ్లలో మార్పులు, పత్రాల తారుమారు, డేటా చోరీకి అవకాశం కల్పించారని పేర్కొన్నారు. అవసరమైన జీఎస్టీ, ఐటీ, టీడీఎస్ పత్రాలు సమర్పించకపోవడంతో గతంలోనే తిరస్కరించిన సెర్లా వెంకటేష్ మ్యాన్ పవర్ సంస్థకు నిబంధనలకు విరుద్ధంగా ఐదు టెండర్లలో రెండింటిని కేటాయించారని ఆరోపించారు. అలాగే ఎల్-1 బిడ్డర్ 7.10 శాతం రేటు కోట్ చేసినప్పటికీ, ఎలాంటి సమర్థన లేకుండా 9.50 శాతం రేటుతో వర్క్ ఆర్డర్ జారీ చేయడం ప్రభుత్వానికి ఆర్థిక నష్టం కలిగించే చర్యని పేర్కొన్నారు. టెండర్ ప్రక్రియపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు ప్రస్తుత టెండర్లను రద్దు చేసి పారదర్శకంగా రీ-టెండర్లను నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి. తిరుపతి, దుర్గం జీవన్, మహాత్మ బాలాజీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ శాఖా ఆసిఫాబాద్ జిల్లా కు ఆర్ రమాదేవి చేసిన సేవలు చిరస్మరణీయం

**టిస్ టిడబ్ల్యూ టియు .జిల్లా అధ్యక్షులు రాథోడ్ రవీందర్**



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 11:** గిరిజన సంక్షేమ శాఖలో డిప్యూటీ డైరెక్టర్ గా సేవలందించి జాయింట్ డైరెక్టర్‌గా పదవి విరమణ పొందిన ఆర్ రమాదేవి సేవలు చిరస్మరణీయమని తెలంగాణారాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల సంఘం యూటిజ జిల్లా అధ్యక్షులు రాథోడ్ రవీందర్ అన్నారు.శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రం లోని హరిత గార్డెన్ లో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆమెకు శాలువా బొకే ఇచ్చి అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా రాథోడ్ రవీందర్ మాట్లాడుతూ, ఆర్ రమాదేవి గారు గిరిజన విద్యాభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో విశేష కృషి చేశారని కొనియాడారు. ఉద్యోగ బాధ్యతలను క్రమశిక్షణతో, నిబద్ధతతో నిర్వహిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచారని తెలిపారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఆమె చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు ముఖ్యంగా అతి తక్కువ కాలం విధులు నిర్వహించి మంచిర్యాల జిల్లా లో అన్ని వర్గాల ప్రజలతో సత్సంబదాలు ఏర్పర్చి గిరిజనుల అభివృద్ధికి ఎంతో కృషి చేసారు.ఉద్యోగ జీవితమంతా మానవతా దృక్పథంతో పనిచేస్తూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించే వ్యక్తిత్వం ఆమె సొంతమని అన్నారు. అధికారిగా మాత్రమే కాకుండా, ఉపాధ్యాయులు మరియు ఉద్యోగులకు మార్గదర్శకురాలిగా నిలిచారని తెలిపారు ఇంతటి ఘన కార్యక్రమాలు చేసినందుకు ఆమెకి వారం లో మూడోసారి సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.పదవి విరమణ అనంతరం కూడా ఆమె సమాజ సేవలో కొనసాగాలని, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ ప్రేమకళ ఆసిఫాబాద్ పి ఎం ఆర్ సి ఏ సి ఎం ఓ పూర్క్ ఉద్ధవ్,మంచిర్యాల ఏ సి ఎం ఓ అశోక్, ఏ టి డి ఓ సురేష్, రిటైర్డ్ ఏ టి డి ఓ కోరం క్షేత్రయా,జి సి డి ఓ కొట్నాక్ శకుంతుల, ఏ టి డి ఓ లు చిరంజీవి, శ్రీనివాస్, మాజీ జిల్లా క్రీడల అధికారి బండ మీనారెడ్డి ,యూటిజ రాష్ట్ర ఉపాధ్యక్షులు నైతం కృష్ణ రావ్,రాష్ట్ర, నాయకులుయూటిజ మంచిర్యాల జిల్లా సీనియర్ నాయకులు నైతం లక్ష్మణ్,, మాడావి శంకర్, నైతం శ్రీనివాస్, సి హెచ్ .జ్ఞానేశ్వర్, పెంద్రం రాజేష్, నర్సింహా రావ్, చందు,యూటిజజిల్లా ప్రధాన కార్యదర్శి మాడావి గోపాల్ జిల్లా నాయకులు కూడ్మేత. మనోహర్, కోర్వేత మనోహర్, మహిళా కార్యదర్శులు మంజుల,ఉపాధ్యాయులు,విశ్రాంత ఉద్యోగులు మలారెడ్డి గిరిజన సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోడు రైతుల సమస్యను మానవత్వంతో చూడాలి

**మంత్రి జూపల్లి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి**
**సుర్జాపూర్ గిరిజనేతర రైతులకు ఈ ఏడాది మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి**



**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి జూలై 11:** పోడు భూముల సమస్యను ప్రభుత్వం మానవత్వ దృక్పథంతో పరిశీలించాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మి కోరారు. శనివారం మండలంలోని ధనోర గ్రామంలో వివో భవన ప్రారంభోత్సవానికి హాజరైన రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుర్జాపూర్ గ్రామానికి చెందిన గిరిజనేతర రైతులు గత 30 ఏళ్లుగా పోడు సాగు చేస్తున్నారని తెలిపారు. వీరిలో చాలా మంది రెండున్నర నుంచి మూడు ఎకరాల వరకు మాత్రమే సాగు చేస్తున్న పేద రైతులని పేర్కొన్నారు. ఇప్పటికే విత్తనాలు వేసుకున్నప్పటికీ అటవీ అధికారులు వివిధ కారణాలు చూపుతూ పొలాల్లోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని, కలుపు మొక్కలు తొలగించడం వంటి వ్యవసాయ పనులు కూడా చేయనివ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాదైనా రైతులకు మినహాయింపు ఇచ్చి పంట సాగు చేసుకునే అవకాశం కల్పించాలని మంత్రిని కోరారు. గిరిజనేతర పోడు రైతుల పట్ల ప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న మహిళలను ఉద్దేశించి మంత్రి మాట్లాడాలని కోరగా, సుర్జాపూర్ గ్రామానికి చెందిన ఓ మహిళ రైతుల తరఫున తమ సమస్యలను వివరించారు. పేద కుటుంబాలకు చెందిన తాము ఎన్నో ఏళ్లుగా ఈ భూములపైనే ఆధారపడి జీవిస్తున్నామని, వ్యవసాయం నిలిచిపోతే కుటుంబాల జీవనోపాధి దెబ్బతింటుందని కన్నీటి పర్యంతమై విన్నవించారు. రైతుల సమస్యపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సిడాం గంగు,ఎంపిడిఓ అంజత్ పాషా, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా ఇన్చార్జి మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 11:** కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సింగరేణి అతిథి గృహానికి విచ్చేసిన రాష్ట్ర ఆబ్కారీ మద్య నిషేధ, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావును జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, ఆబ్కారీ మద్యనిషేధ శాఖ పర్యవేక్షకులు చాణక్య, సింగరేణి సంస్థ శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ శ్రీనివాస్ లతో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.



# ప్రజల కోసం నిరంతరం శ్రమించే నాయకుడు బండి సంజయ్

**మండల బీజేపీ ఎన్నికల కన్వీనర్ పులి వెంకటేష్**
**జన్మదినం సందర్భంగా కేక్ కట్.. రోగులకు పండ్ల పంపిణీ**



**జననినాదం, తిర్యాణి 11:** ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అని తిర్యాణి మండల బీజేపీ ఎన్నికల కన్వీనర్ పులి వెంకటేష్ అన్నారు. బండి సంజయ్ జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం మండల అధ్యక్షుడు సార రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో కుమురం భీం చౌరస్తాలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేసి, వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పులి వెంకటేష్ మాట్లాడుతూ దేశ ప్రయోజనాలు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం బండి సంజయ్ నిరంతరం పోరాడుతున్నారని కొనియాడారు. కార్యకర్తలను ప్రోత్సహిస్తూ ప్రజల మధ్య ఉండే నాయకత్వమే ఆయన ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి కార్యకర్త ఆచరణలో పెట్టి ప్రజాసేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు గాయంగి తిరుపతి, వల్క శ్రీధర్, ఎస్టీ మోర్చా జిల్లా నాయకులు మడావి సీతారామ్, కనక హనుమంతరావు, తొంగల తిరుపతి, మండల ఉపాధ్యక్షుడు రంగు అరుణ్ గౌడ్, నాయకులు ఆత్రం సంతోష్, గోపాల్, సారా శంకర్ గౌడ్, మంగు తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# దోషులకు శిక్ష పడేలా

**బాధితులకు న్యాయం జరిగేలా అండగా ఉంటాం:**
**ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి**
**కువైట్ లో మృతి చెందిన బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ**
**కోరట్ పల్లి లో ఎమ్మెల్యే పర్యటన**
**బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా**

**నిజామాబాద్ జూలై ,11:** ఇటీవల కువైట్ దేశంలో హత్యకు గురైన గుగ్లోత్ కైలాస్ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉండడంతో పాటు నిందితులకు శిక్ష పడేలా చూస్తామని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు. శనివారం డిచ్ పల్లి మండలం కొరట్ పల్లి తండా లో బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. కొడుకును కోల్పోయిన తల్లితండ్రులు ఎమ్మెల్యే వద్ద కన్నీరుమున్నీరయ్యారు. ఎలాగైనా తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. స్థానిక పోలీసుల నుండి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరారీలో ఉన్న మరొకరిని అదుపులోకి తీసుకునేందుకు చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. కాగా తక్షణ సాయంగా రూ. 10 వేలు కుటుంబానికి అందజేశారు.ఈ మేరకు ఎమ్మెల్యే వారికి భరోసా కల్పించి మాట్లాడుతూ.. ఇటీవల కువైట్ లో కైలాస్ అనే వ్యక్తి మృతి చెందగా.. పక్క గ్రామస్తులే హత్య చేసినట్లుగా ప్రాథమిక నిర్ధారణ అయినట్లు పేర్కొన్నారు. కాగా బ్రతుకు దెరువు కోసం ఇతర దేశాలకు వెళ్లి ఉద్యోగం చేస్తున్న యువకుడు ఇలా అకాల మృతి చెందడం బాధాకరం అన్నారు. ఈ ఘటనలో ఇప్పటికే సంబంధిత అధికారులతో మాట్లాడడంతో పాటు.. ఎన్నారై రాష్ట్ర అధికారులతో మాట్లాడినట్లు చెప్పారు. బాధితులకు ప్రభుత్వం పరంగా అందాల్సిన సహాయం అందిస్తామన్నారు. అదేవిధంగా ఇప్పటికే నిందితుల్లో ఒకరిని కువైట్ లో పోలీసులు అదుపులోకి



తీసుకోగా .. మరొకరు పరారీలో ఉన్నట్లు పోలీసుల ద్వారా తెలిసిందన్నారు. త్వరలోనే అతన్ని కూడా అదుపులోకి తీసుకొని చట్టప్రకారం వారికి శిక్ష పడేలా చూస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబర్ సింగ్, మునిపల్లి సాయ రెడ్డి, అమృతపూర్ గంగాధర్, పొలసాని శ్రీనివాస్, తారాచంద్ నాయక్, రాంచందర్ గౌడ్, శ్యాంసన్, జహూర్, సర్పంచ్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల భవిష్యత్తే ప్రభుత్వ బాధ్యత

**చల్లూర్ ఉర్దూ పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**హుజురాబాద్,11:** వీణవంక మండలం చల్లూర్ గ్రామంలోని ఉర్దూ పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల హాజరు, బోధన విధానం, తరగతి గదుల నిర్వహణ, మధ్యాహ్న భోజనం నాణ్యత, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్య పరిస్థితులు, మౌలిక వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి చదువు, పాఠశాలలో ఉన్న సౌకర్యాలు, అవసరాల గురించి అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అందుతున్న పోషకాహారం, నమోదు వివరాలు, నిర్వహణను కూడా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.తనిఖీలో గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కరించి, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే



పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు అన్ని మౌలిక వసతులు అందించడం ప్రభుత్వ బాధ్యత. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి పాఠశాలపై ప్రత్యేక దృష్టి సారించి, విద్యార్థుల భవిష్యత్తు కోసం అవసరమైన సౌకర్యాలన్నీ కల్పించేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తాం" అని తెలిపారు.

# ఆదివాసుల భూమి, అడవుల జోలికి వస్తే సహించం

**ఎల్టీఆర్, అటవీ హక్కుల చట్టం, పెసా అమలుకు ఉద్యమాలు ఉధృతం చేస్తాం**
**ఆదివాసి సేన రాష్ట్ర అధ్యక్షుడు కోవా దౌలత్‌రావు మోకాశి**

**జననినాదం, మేడారం 11:** తెలంగాణలో ఐదో షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసుల భూములు, అడవులు, సహజ వనరులపై జరుగుతున్న దోపిడీని ఇకపై సహించబోమని, వాటి పరిరక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఆదివాసి సేన రాష్ట్ర అధ్యక్షుడు కోవా దౌలత్‌రావు మోకాశి హెచ్చరించారు. ములుగు జిల్లా ఎస్ఎస్ తాడ్వాయి మండలం మేడారంలో జరుగుతున్న ఆదివాసి సేన రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని ఐదో షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, ముఖ్యంగా భూమి, అడవి, సహజ వనరులపై దోపిడీ పెరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతరులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు కల్పించడాన్ని వెంటనే నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూ బదలాయింపు నిరోధక (ఎల్టీఆర్) చట్టం, అటవీ హక్కుల చట్టం--2006, పెసా చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్ఠంగా అమలు చేయాలని



కోరారు. ఈ చట్టాల అమలు కోసం గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఆదివాసులు ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడి సాయిబాబు, రాష్ట్ర నాయకులు గుండు శరత్, సోడే వెంకటేశ్వర్లు, పొడెం సమ్మయ్య, రాయిసిడం జంగూ పటేల్, చింత అరుణ, వజ్జ జ్యోతిబసు, ఊకె రవి, ఆలం శ్రీను, కోర్సా నరేష్, కల్తి నరేష్, ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి

**ఎమ్మిగనూరు 11:** నందవరం మండల కేంద్రంలో నిర్వహించిన భారత రాజ్యాంగ శిల్పి, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవంలో ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి ఘనంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నందవరం మండలంలోని గ్రామ ప్రజలు, యువత ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి కి ఘన స్వాగతం పలికారు. ముందుగా మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి భారీ ర్యాలీలో పాల్గొంటూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. అక్కడ ప్రత్యేక కార్యక్రమాల నడుమ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి, సభలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్త మాత్రమే కాకుండా, సామాజిక న్యాయం, సమానత్వం, విద్య మరియు అణగారిన వర్గాల సాధికారతకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడని, అందరివాడని కొనియాడారు. రాజ్యాంగం ప్రతి భారతీయుడికి సమాన హక్కులు, అవకాశాలు కల్పించే శక్తివంతమైన పునాదిగా నిలిచిందని పేర్కొన్నారు. యువత అంబేద్కర్ గారి ఆశయాలను ఆదర్శంగా తీసుకుని విద్యను ఆయుధంగా చేసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.అలాగే, కూటమి ప్రభుత్వం సామాజిక న్యాయం,



సమగ్ర అభివృద్ధి మరియు ప్రతి వర్గం సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని, డాక్టర్ అంబేద్కర్ కలలుగన్న సమానత్వ సమాజ నిర్మాణ దిశగా ప్రజలందరూ కలిసి ముందుకు సాగాలని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నందవరం మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మరియు సభ్యులు, అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులు, ఏఎంసీ చైర్మన్, టీడీపీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు, మాజీ జడ్పీ వైస్ చైర్మన్, మార్కెట్ యార్డు డైరెక్టర్, డిసేబుల్డ్ వెల్ఫేర్ ఱ మల్లెల ట్రస్ట్ అధినేత, టీడీపీ మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, నందవరం మండలం మరియు వివిధ గ్రామాల ఎస్సీ యువకులు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదివాసుల గుండెల్లో 'అమ్మ'గా రమాదేవి

**జె డి రమాదేవి సేవలు చిరస్మరణీయం**
**రాజ్‌గోండ్ సేవా సమితి**

**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 11:** కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో డిప్యూటీ డైరెక్టర్‌గా మూడేళ్లపాటు సేవలందించి, పదోన్నతిపై జాయింట్ డైరెక్టర్ (జెడి)గా పదవీ విరమణ పొందిన రమాదేవి ఆదివాసుల హృదయాల్లో 'అమ్మ'గా నిలిచారని రాజ్‌గోండ్ సేవా సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మడావి గుణవంత్‌రావు అన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని హరిత ఫంక్షన్ హాల్‌లో గిరిజన సంక్షేమ శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో ఆమెకు ఘన వీడ్కోలు, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రమాదేవి తన పదవీకాలంలో ఆదివాసుల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేసి ప్రత్యేక ముద్ర వేసుకున్నారని గుర్తుచేశారు. గిరిజనుల జాతరలు, ఆచారాలు, సంప్రదాయాలు, సంస్కృతిని గౌరవిస్తూ ప్రతి కుటుంబంతో ఆత్మీయంగా మెలిగారని పేర్కొన్నారు. అందుకే ఆదివాసీ ప్రజలు ఆమెను తమ కుటుంబ సభ్యురాలిగా, 'అమ్మ'గా భావించారని కొనియాడారు. ఆమె చూపిన ప్రేమ, అభిమానం,



సేవాభావం ఆదివాసీ సమాజానికి చిరకాలం గుర్తుండిపోతాయన్నారు. అనంతరం జాయింట్ డైరెక్టర్ రమాదేవిని గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ఆదివాసీ నాయకులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో గిన్నెధరి సర్పంచ్, సర్పంచ్‌ల సంఘం మండల ఉపాధ్యక్షుడు వేద్మా నరేష్, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, ఆదివాసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూముల రీసర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

**రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 11:** రాష్ట్రంలో భూముల రీసర్వే కార్యక్రమాన్ని పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి రాష్ట్ర మంత్రి, హైదారాబాద్ నుండి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, గృహ నిర్మాణ శాఖ ఎం.డి. వి.పి. గౌతమ్, సెర్ప్ సి.ఈ.ఓ. దివ్య దేవరాజన్ లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భూముల సర్వే, రీసర్వే కార్యక్రమం అమలు, పురోగతి, చేపట్టాల్సిన కార్యాచరణ, భూ భారతి, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, రెండు పడక గదుల ఇండ్ల పంపిణీ, విద్యార్థుల యూనిఫాంల పంపిణీ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో రెవెన్యూ మ్యాపులు అందుబాటులో లేని గ్రామాలకు శాశ్వత భూ రికార్డుల రూపకల్పన లక్ష్యంగా ప్రభుత్వం సమగ్ర సర్వే కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ప్రతి జిల్లాలో ఎంపిక చేసిన 70 గ్రామాలలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, జి.పి.ఎస్. ఆధారిత సర్వే పరికరాలు, డిజిటల్ మ్యాపింగ్ విధానాలను వినియోగిస్తూ రీసర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియలో ప్రతి దశలో పారదర్శకత, ఖచ్చితత్వం పాటించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు పురోగతిని సమీక్షించాలని, అవసరమైన చోట తక్షణ నిర్ణయాలు తీసుకుని ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. గ్రామస్థులకు సర్వేపై పూర్తి అవగాహన కల్పించి, వారి అభ్యంతరాలు,



సందేహాలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సమగ్ర సర్వే పూర్తయిన అనంతరం రాష్ట్రంలో భూ రికార్డులు మరింత ఖచ్చితత్వంతో సిద్ధమవడంతో భూ వివాదాల పరిష్కారం సులభతరం అవుతుందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారానికి కారణాలను గుర్తించి, నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. భూ భారతిలో భూ రీ-సర్వే కొరకు శిక్షణ పొందిన 5 వేల 700 మంది లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని, రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. పైలట్ ప్రాజెక్టుగా నక్షాలు లేని 413 ప్రాంతాలలో చేపట్టిన రీ-సర్వేతో 95 శాతం వరకు భూ సమస్యలు పరిష్కరించడం జరిగిందని తెలిపారు. సాదాబైనామా దరఖాస్తులను నిబంధనల మేరకు పరిష్కరించి, అర్హులైన వారికి నోటీసులు త్వరితగతిన జారీ చేయాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ భూముల రీ సర్వే, భూభారతి, సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు ఇతర ప్రభుత్వ పథకాల అమలులో నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో పని చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెనిద్రలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఎమ్మెల్యే డా. బి.వి. జయనాగేశ్వర రెడ్డి

**గోనెగండ్ల మైనారిటీ కాలనీలో ఇంటింటికి తాగునీటి కొళాయి కనెక్షన్ల పనులకు ఘనంగా భూమి పూజ**

**గోనెగండ్ల11:** గోనెగండ్ల: ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో ఎప్పుడూ ముందుండే ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డా. బి.వి. జయనాగేశ్వర రెడ్డి మరోసారి తన నిబద్ధతను చాటుకున్నారు. గతంలో గోనెగండ్ల పట్టణంలోని మైనారిటీ కాలనీలో నిర్వహించిన పల్లెనిద్ర కార్యక్రమం సందర్భంగా స్థానిక ప్రజలు తమ కాలనీలో తాగునీటి కొళాయి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ఆ సమయంలో ప్రజల సమస్యను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే డా. బి.వి. జయనాగేశ్వర రెడ్డి , "మన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మీ కాలనీలో ఇంటింటికి తాగునీటి కొళాయి కనెక్షన్లు ఏర్పాటు చేసి మీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తాను" అని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇచ్చిన ఆ మాటను నిలబెట్టుకుంటూ, ఎమ్మెల్యే గారి ఆదేశాల మేరకు నేడు గోనెగండ్ల పట్టణంలోని మైనారిటీ కాలనీలో ఇంటింటికి తాగునీటి కొళాయి కనెక్షన్ల ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించి పనులను ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గోనెగండ్ల మండల టీడీపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ఖీచిూ శాఖ అధికారులు మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన




ప్రతి హామీని అమలు చేస్తూ అభివృద్ధి, సంక్షేమాన్ని సమానంగా ముందుకు తీసుకెళ్తోందన్నారు.మైనారిటీ కాలనీ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న తాగునీటి సమస్యకు ఎమ్మెల్యే డా. బి.వి. జయనాగేశ్వర రెడ్డి చొరవతో శాశ్వత పరిష్కారం లభిస్తోందని కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ పనులు పూర్తయిన అనంతరం మైనారిటీ కాలనీలోని ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందుబాటులోకి వచ్చి, ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడనున్నాయని అధికారులు తెలిపారు.

# శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బీమా చెక్కుల పంపిణీ

**ఎమ్మెల్యే డాక్టర్ : కవ్వంపల్లి**

**రాజన్న సిరిసిల్ల 11:** ఇల్లంతకుంట మండల కేంద్రంలో శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో బీమా కలిగి ఉండి ఇటీవల మరణించిన వారి కుటుంబాలకు చెక్కుల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై బాధిత కుటుంబాలకు బీమా చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "పెద్దదిక్కును కోల్పోయిన కుటుంబాలకు బీమాసంస్థలు అందించే సాయం కొంత మేరకు ఆర్థిక భరోసానిస్తాయన్నారు. శ్రీ రామ్ ఫైనాన్స్ సంస్థ బీమా పథకాల ద్వారా పేద, మధ్య తరగతి కుటుంబాలకు అండగా నిలవడం అభినందనీయమన్నారు. "ప్రతి ఒక్కరూ జీవిత బీమా, ఆరోగ్య బీమా వంటి పాలసీలు తీసుకోవాలని, నెలకు కొంత మొత్తం కట్టి భవిష్యత్తుకు భద్రత కల్పించుకోవాలన్నారు. ప్రభుత్వం కూడా ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాల ద్వారా ప్రజలకు అండగా ఉంటోందని చెప్పారు. ప్రైవేట్ సంస్థలు,



ప్రభుత్వం కలిసి పని చేస్తేనే పేదలకు నిజమైన సహాయం అందుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామ్ ఫైనాన్స్ మండల మేనేజర్, సిబ్బందితోపాటు ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ మామిడి రాజు, పార్టీ నాయకులు ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె అయిలయ్య, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, రావికంటి భాగ్యలక్ష్మి, నేరెళ్ల విజయ్ గౌడ్, తీగల భాగ్యలత-నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Ownedby **JADAV ROHIDAS,** and Printed at RATNA GRAPHICS Printing press (Name&Adress) 2-3-703/7,Tirumalanagar colony,amberpet,policeline,Hyderabad,Telangana-500013 Published from H.No 12-27 Village;FatkalMangi,Mandal;Lingapur, Kumrambheem Asifabad, Adilabad,Mancherial,TELANGANA-504293.**Editor: JADAV ROHIDAS.RNI NO:TGTEL/25/A0870, Email: jananinadam@gmail.com**.Phone no:9550100197,9490111460